నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 20 జూలై 2023
THURSDAY, JULY 20, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12

## గత చరిత్ర ఇంకా యాది మర్వలే..



గతంలో కరెంట్ కష్టాలన్ని చెప్తే ఒడిశెటియి కావు. కాంగ్రెసోళ్లు మళ్లావస్తే కష్టమే. రేవంత్ రెడ్డి నోటిని దగ్గర పెట్టుకుంటే మంచిది. రైతుల గురించి నీకేమన్నా తెలుసా.. సాగెట్ల చేస్తరో ఒక్కసారి చెప్పు.. మూడు గంటల కరెంటిచ్చి మా బతుకులను మళ్లా ఆగం చేద్దామని అనుకుంటున్నవా..? గతంలో నీ కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెలిసేది కాదు. రాత్రిళ్లు ఇంటినిడిసి పెట్టి పొలాల కాడ్నే పడుకునేటోళ్లం. ఇయ్యాల నువ్వేదో మాట్లాడుతున్నవ్. రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. మాయమాటలు చెప్పే మోసగాళ్ల మాటలు నమ్మితే మొదటికే మోసం వస్తది. కాంగ్రెస్ పార్టీ గత చరిత్ర మేమంతా చూసినం. ఇంకా అది యాది మర్వలే. ఇప్పుడిప్పుడే మాకు మంచి రోజులొస్తున్నయ్. సీఎం కేసీఆర్ పుణ్యమాని పంటలు మంచిగ పండించుకుంటున్నం. ఆయన అన్ని సౌలతులు చేస్తున్నడు. ఇసోంటి సీఎం ను వదులుకుంటే మళ్లా చీకట్లే. రైతులమంతా ఆయనకే సపోర్టిత్తం. **- తాండ్రపోతన్న, రైతు, బజార్‌హత్నూర్**



బజార్‌హత్నూర్ రైతు వేదికలో సమావేశానికి హాజరైన రైతులు



సోన్ రైతు వేదికలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

3 పంటలు నినాదం
గంటల కరెంటు విధానం



దస్తురాబాద్ లో ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్



బజార్‌హత్నూర్‌లో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్

# కాంగ్రెస్ కుట్రలపై రైతన్న భగ్గు

..మధ్యపేజీలో

- చెప్పకపోతే.. బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- మీ చీకటి పాలన మాకొద్దంటూ ముక్తకంఠంతో నినదించిన కర్షకలోకం
- దుర్మార్గపు ఆలోచనలు చేస్తే ఊరి పొలిమేరల్లోకి కూడా రానియ్యం..
- రేవంత్‌రెడ్డిని కడిగిపారేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం
- మూడో రోజూ రైతు వేదికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు

**మూడు గంటల కరెంటు ఎట్ల సరిపోతదో చెప్పాలని ఆగ్రహం**

**'కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత** ఆలోచనలపై రైతాంగం భగ్గుమంది. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఎట్ల సరిపోతదో రైతుల మధ్యకొచ్చి చెప్పాలి. నోటికొచ్చినట్లు అవగాహన లేకుండా ఎట్లపడితే అట్ల మాట్లాడితే కుదరదు. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఊరి పొలిమేరల్లోకి కూడా రానియ్యం.. వస్తే తరమి తరిమి కొడుతం. గతంలో కరంటియ్యక ఎవుసాన్ని ఆగం చేసింది చాలదా? మీ పెద్దన్న చంద్రబాబు రైతులపై కాల్పులు జరిపిస్తే.. నీవేమో కరెంటు మూడు గంటలే సాలంటవా?' అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మూడో రోజైన బుధవారం కూడా రైతన్నలు మండిపడ్డారు. రైతువేదికల్లో నిర్వహించిన రైతుసభల్లో తమ అభిప్రాయాలను ముక్తకంఠంతో తెలియజేశారు. 'మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ మాకు వద్దు.. మూడు పంటలకు కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్ కావాలంటూ' తీర్మానాలు చేశారు. కాగా.. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో నిర్వహించిన రైతుసభకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్‌లో ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్, బోథ్ నియోజకవర్గం బజార్‌హత్నూర్‌లో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పాల్గొన్నారు. **- మంచిర్యాల, జూలై 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# గెరువియ్యలే..

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మోస్తరు వాన**

- ఆదిలాబాద్‌లో అత్యధికంగా 53.9 మిల్లీమీటర్లు
- మంచిర్యాలలో అల్పంగా 15.7 మిల్లీమీటర్లు
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- మత్తడి దుంకుతున్న చెరువులు
- జలాశయాలకు జలకళ.. సాగుకు ప్రయోజనం..

**ఉమ్మడి ఆదిలాబాద్** జిల్లావ్యాప్తంగా వాన గెరువియ్యడం లేదు. మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తుండడంతో జనం ఇండ్లు వదిలి బయటకు రావడం లేదు. వర్షానికి తోడు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండడంతో వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. చెరువులు మత్తడి దుంకుతుండగా.. జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. జలపాతాలు జలకళను సంతరించు కోగా.. లోతట్టు ప్రాంతాల్లోని చేలలో నీరు చేరడంతో మొక్కలు మునిగిపోయాయి. కొంచెం ఆలస్యమైనా వర్షాలు పడుతుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరి, పత్తి మొక్కలకు ఇటీవల కురుస్తున్న వానలు మేలు చేస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా.. ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం సగటున 53.9 మిల్లీమీటర్ల వర్షం కురియగా, నిర్మల్‌లో 52.3, ఆసిఫాబాద్‌లో 35.2, మంచిర్యాలలో 15.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**- మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్, జూలై 19 (నమస్తే తెలంగాణ)**



ఆదిలాబాద్ జిల్లాలోని కుంటల జలపాతం



ఇంద్రవెల్లి : మత్తడి దుంకుతున్న జైత్రం తండా శివారులోని చెక్‌డ్యాం

..మధ్యపేజీలో